

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

మహబూబ్‌నగర్

నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట





మంగళవారం, జూలై 14, 2026 పేజీలు : 8


# లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని సన్మానించిన మంత్రి

## -సమాజంలో సేవలో లైన్స్ క్లబ్ ఆఫ్ మక్తల్ భీమా



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జులై 13 (ప్రజా జ్యోతి):**
సమాజంలో సేవ చేసేవాళ్లు చాలామంది ఉంటారు కానీ, సేవను పుచ్చుకునే వాళ్లు ఉన్నప్పుడే సేవ చేసే వారికి అవకాశం ఉంటుందని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. ఆదివారం రాత్రి నారాయణపేట జిల్లా మఖ్తల్ మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో మాజీ లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఏ.సత్యాంజనేయులు అధ్యక్షతన లైన్స్ క్లబ్ ఆఫ్ మక్తల్ భీమా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న రాష్ట్ర పశుసంవర్ధక మత్స్య క్రీడల యువజన శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరిచే లైన్స్ అంతర్జాతీయ సంస్థ వ్యవస్థాపకులు లయన్ మెల్విన్ జోన్స్ చిత్రపటానికి పూలమాల సమర్పించడం జరిగింది. అనంతరం

# బాధితుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలి

## గద్వాల ఎస్పీ టి. శ్రీనివాసరావు



**గద్వాల జూలై 13(ప్రజా జ్యోతి ప్రతినిధి):**
బాధితుల సమస్యల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించి,వారి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు పోలీసు అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితులు నేరుగా ఎస్పీని కలిసి తమ సమస్యలను విన్నవించారు. ఫిర్యాదులను స్వీకరించిన ఎస్పీ,వాటికి సంబంధించిన అంశాలను పరిశీలించి సంబంధిత పోలీసు అధికారులకు వెంటనే ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేశారు. అవసరమైతే క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి చట్టపరంగా బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా మొత్తం 10 ఫిర్యాదులు అందినట్లు ఎస్పీ తెలిపారు.వీటిలో భూ వివాదాలకు సంబంధించినవి నాలుగు, గొడవలకు సంబంధించినవి

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలి

## మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా



మహబూబ్‌నగర్, జూలై 13 (ప్రజా జ్యోతి బ్యూరో): ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అందిన ఫిర్యాదులను ఆలస్యం చేయకుండా సత్వరం పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్

# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక వేదిక ప్రజావాణి : ఎస్పీ జానకి



## ప్రజావాణి ఫిర్యాదులను
# సత్వరం పరిష్కరించాలి

మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ కలిసి ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా అర్జీదారుల సమస్యలను శ్రద్ధగా విన్న కలెక్టర్, ప్రతి ఫిర్యాదును క్షేత్రస్థాయిలో పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజావాణిలో అందిన దరఖాస్తులను అధికారులు క్షుణ్ణంగా అధ్యయనం చేసి, సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

ఈ వారపు ప్రజావాణిలో పంచాయతీరాజ్, మున్సిపల్, జిల్లా సంక్షేమం, వ్యవసాయం, పౌరసరఫరాలు, భూ సర్వే రికార్డులు, గృహ నిర్మాణం, రోడ్లు రవాణా, పోలీసు, గిరిజన అభివృద్ధి, ప్రణాళిక, విద్యుత్, విద్య, వైద్య ఆరోగ్యం, అటవీ, గ్రామీణాభివృద్ధి తదితర శాఖలకు సంబంధించిన మొత్తం 112 వినతులు స్వీకరించారు.

పెండింగ్ ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి

ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ మాట్లాడుతూ, రెవెన్యూ, పంచాయతీరాజ్, కలెక్టరేట్ విభాగాల్లో ప్రజావాణి దరఖాస్తులు అధికంగా పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. నెలకు పైగా పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అన్ని శాఖలు వారానికి ఒకసారి పెండింగ్ దరఖాస్తులను సమీక్షించి త్వరితగతిన పరిష్కార చర్యలు చేపట్టాలని సూచించారు.

హెల్మెట్ నిబంధన తప్పనిసరి

జిల్లా కలెక్టరేట్‌లో హెల్మెట్ నిబంధనను కచ్చితంగా అమలు చేయాలని అధికారులు నిర్ణయించారు. మంగళవారం ఉదయం నుంచి హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలపై వచ్చే ఉద్యోగులను కలెక్టరేట్‌లోకి అనుమతించబోమని స్పష్టం చేశారు. ఈ విషయాన్ని అన్ని శాఖాధిపతులు తమ సిబ్బందికి తెలియజేసి తప్పనిసరిగా అమలు చేయించాలని ఆదేశించారు.

రెడ్‌క్రాస్ సభ్యత్వంపై దృష్టి

ఇండియన్ రెడ్‌క్రాస్ సభ్యత్వ నమోదులో మహబూబ్‌నగర్ జిల్లా వెనుకబడి ఉందని అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ పేర్కొన్నారు. ప్రతి జిల్లా అధికారి కనీసం రూ.250 సభ్యత్వ రుసుము చెల్లించి సభ్యత్వం పొందాలని, తమ శాఖల ఉద్యోగులను కూడా సభ్యత్వం తీసుకునేలా ప్రోత్సహించాలని కోరారు.

ఎస్ఐఆర్--2026పై ప్రత్యేక దృష్టి

ఎస్ఐఆర్--2026 ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యంగా చేపట్టాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఎన్యూమరేషన్ ఫారాలు అందుకున్న ప్రతి ఒక్కరూ గడువులోగా వాటిని బీఎల్ఓలకు తిరిగి సమర్పించేలా గ్రామస్థాయిలో విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, వ్యవసాయ, విద్య, గ్రామీణాభివృద్ధి తదితర శాఖల ఫీల్డ్ సిబ్బంది ఈ ప్రక్రియలో పూర్తిస్థాయిలో భాగస్వామ్యం కావాలని తెలిపారు. ఎం.పి.డి.ఓలు, తహసీల్దార్లు, ఎ.పి.ఓలు, ఎ.పి.ఎం.లు తమ పరిధిలోని సిబ్బందిని సమన్వయం చేసి ప్రతి పోలింగ్ కేంద్రంలో నిర్దేశించిన లక్ష్యాలను సాధించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎస్ఐఆర్ కార్యక్రమంలో ఎలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించినా ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ (అండర్ ట్రైనీ), భూసేకరణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ రామ్‌రెడ్డి, డీఆర్వో ఎ. నిర్మల, జడ్పీసీఈఓ, ఇన్‌ఛార్జ్ డీపీఓ వెంకటరెడ్డి, డీఆర్‌డీఓ నరసింహులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

## బాధితుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలి

మూడు,ఇతర అంశాలకు సంబంధించినవి మూడు ఫిర్యాదులు ఉన్నాయని వెల్లడించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ,ప్రజలకు పోలీసు సేవలను మరింత చేరువ చేయడమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.పోలీసు స్టేషన్లకు వచ్చే ఫిర్యాదుదారులతో అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని,వారి వినతులను శ్రద్ధగా ఆలకించి అవసరమైతే క్షేత్రస్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.దీంతో ప్రజల్లో పోలీసు శాఖపై మరింత విశ్వాసం,నమ్మకం పెరుగుతుందని పేర్కొన్నారు.గ్రీవెన్స్ డేలో స్వీకరించిన ప్రతి ఫిర్యాదును ఆన్‌లైన్‌లో నమోదు చేసి,వాటి పరిష్కారంపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తూ ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందిస్తున్నామని ఎస్పీ తెలిపారు.

## కోస్గి పోలీసుల సమర్థ దర్యాప్తుతో కేసులో ఐదుగురికి శిక్ష: సీఐ సైదులు

నారాయణపేట ప్రతినిధి జూలై 13 (ప్రజా జ్యోతి)

నారాయణపేట జిల్లా కోస్గి పోలీస్ స్టేషన్‌లో 2016 సం.లో మసైపల్లి గ్రామంలో కొట్లాట కేసులో గౌరవ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, కోస్గి న్యాయమూర్తి శ్రీమతి వద్లూరి సుస్మిత గారు సోమవారం బహిరంగ న్యాయస్థానంలో తీర్పును వెలువరించారు.

నిందితులు:

1. చిన్న వీరయ్య ఏ చిన్న వీరప్ప గౌడ్2. తిరుపతమ్మ3. నాగేష్4. పెద్ద వీరయ్య5. వెంకటయ్య గౌడ్

అనే ఐదుగురిని దోషులుగా నిర్ధారిస్తూ ప్రతి నిందితుడికి రూ.1,000 జరిమానా విధించారు. అలాగే బాధితురాలు బసవాపురం నవనీత కు రూ.10,000 పరిహారం చెల్లించాలని గౌరవ న్యాయస్థానం ఆదేశించింది.

ఈ కేసు దర్యాప్తును అప్పటి కోస్గి ఎస్ఐ డి. జగదీశ్వర్ సమర్థవంతంగా నిర్వహించగా, కోర్టులో ప్రభుత్వ తరపున అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ అభినయ్ వాదనలు వినిపించి నేరం రుజువయ్యేలా కృషి చేశారు.

ప్రస్తుతం కోస్గి సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా ఎ. సైదులు, కోస్గి పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌వోగా జి. పురుషోత్తం సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టగా ఎన్. తనూజ్ సీడీఓ సమన్వయం చేయగా, హోంగార్డ్ చంద్రకాంత్ నిందితులకు సమన్లు అందజేశారు.నేరాలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని, శాస్త్రీయ దర్యాప్తు, సమర్థవంతమైన సాక్ష్యాధారాల సేకరణ ద్వారా నేరస్తులకు శిక్ష పడేలా నారాయణపేట జిల్లా పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారని కోస్గి సీఐ సైదులు తెలిపారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక వేదిక ప్రజావాణి : ఎస్పీ జానకి

మహబూబ్‌నగర్, జూలై 13 (ప్రజా జ్యోతి బ్యూరో): మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల ఫిర్యాదులు, వినతిపత్రాలను జిల్లా ఎస్పీ దరావత్ జానకి స్వయంగా స్వీకరించి బాధితులు తెలిపిన సమస్యలను శ్రద్ధగా ఆలకించారు. ఈ సందర్భంగా ప్రజలు సమర్పించిన ప్రతి ఫిర్యాదును పరిశీలించిన ఎస్పీ, సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి కేసుల పురోగతిపై వివరాలు తెలుసుకున్నారు. సమస్యల స్వభావాన్ని బట్టి చట్టపరమైన విధానంలో వెంటనే చర్యలు తీసుకుని బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జానకి మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారానికి జిల్లా పోలీసు శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ప్రతి ఫిర్యాదును పారదర్శకంగా, నిష్పక్షపాతంగా విచారించి చట్ట ప్రకారం న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ సూచించారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టేలా పోలీసు శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు.

## లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని సన్మానించిన మంత్రి

మంత్రి వాకిటి శ్రీహరి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ సమాజంలో సేవ చేసేవాళ్లు చాలామంది ఉంటారు కానీ, సేవను పుచ్చుకునే వాళ్లు ఉన్నప్పుడే సేవ చేసే వారికి అవకాశం ఉంటుందని పుచ్చుకునేవారు లేనప్పుడు సేవ చేసే భాగ్యము కలగదని తెలియజేశారు.

అదేవిధంగా లైన్స్ ఐ హాస్పిటల్ నిర్మాణానికి ప్రస్తుతం నిర్మిస్తున్న వంద పడకల ఆసుపత్రి పరిసరాల్లో అర్థ ఎకర స్థలము ఇవ్వడానికి అంగీకారం తెలియజేశారు. అనంతరం ఇన్స్టలేషన్ ఆఫీసర్ లయన్ యం.ప్రేమ్ కుమార్ పాస్ట్ డిస్టిక్ గవర్నర్ నూతన అధ్యక్షులు లయన్ టి.నాగరాజు, కార్యదర్శి లయన్ ఎస్ రమేష్ రావు,కోశాధికారి లయన్ బి.అంబాదాసు రావు ,ఇతర కార్యవర్గము మరియు బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ తో ప్రమాణస్వీకారం చేయించారు.మఖ్తల్ లైన్స్ క్లబ్ డిస్టిక్ 320రా నందు అత్యుత్తమ సేవలకు పేరుగాంచినదని ఎన్నో అవార్డులు పొందినదని భవిష్యత్తులో కూడా నూతన కమిటీ మరియు సభ్యులు కలిసి లైన్స్ క్లబ్ ఆఫ్ మక్తల్ బీమాకు ఉత్తమ సేవల ద్వారా మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు. అదే విధంగా క్లబ్ ఎక్స్టెన్షన్ చైర్మన్ సేవరత్న లయన్ నటరాజ్ విడిజి ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా బీదవారికి వర్షం వస్తే గుడిసెలు కారకుండా అలాంటి కుటుంబాలను ఎంపిక చేసుకొని వారికి తాడిపత్రిలను అందించాలని క్లబ్ సభ్యులకు 15 తాడిపత్రిలను అందించడం జరిగిందన్నారు. అనంతరం మంత్రి నూతనంగా ప్రమాణస్వీకారం చేసిన అధ్యక్ష కార్యదర్శి కోశాధికారి గార్లను మంత్రివర్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు.ఇట్టి సమావేశంలో నూతనంగా ఎంపికైన అధ్యక్ష కార్యదర్శులు కోశాధికారి డాక్టర్స్ దే సందర్భంగా లయన్ డాక్టర్ పి.శ్రీరామ్,

లయన్ డాక్టర్.అశోక్,లయన్ డాక్టర్.మణికంఠ గౌడ్,డాక్టర్ టి.అక్షయ్ కుమార్ ను శాలువతో సత్కరించి సర్టిఫికెట్స్ అందజేశారు. కార్యక్రమంలో నారాయణపేట క్లబ్ సీనియర్ సభ్యులు లయన్ ఆత్మారాం హెడికే, అధ్యక్షులు రవికుమార్ ఉట్కూర్ క్లబ్ అధ్యక్షులు జయసింహారెడ్డి,సభ్యులు వై జనార్దన్ రెడ్డి, మశ్చీంద్ర రెడ్డి, రాయచూర్ క్లబ్ నుండి లయన్ పరిటాల రాము పాస్ట్ ఆర్ సి,మక్తల్ సీనియర్ లయన్ సభ్యులు వి నరేందర్,డి బసవరాజ్ ,బి కొండయ్య, ప్రోగ్రాం కో చైర్మన్ జి శరణప్ప,రామచంద్రప్ప సిద్ధి లింగయ్య, సుజాత మేడం అరుణ మేడం, జయశ్రీ మేడం, ఆడెం శ్రీనివాస్, కట్ట వెంకటేష్, పాపిరెడ్డి, డి.వి చారి,వాదిరాజ్ అంజన్ ప్రసాద్, ఆడం సత్యనారాయణ, కోళ్ల వెంకటేష్, సుకన్య శేఖర్, కావలి తాయప్ప, తాన్సింగ్, భార్గవ్ రానా, కర్ని స్వామి, రమేష్ కుమార్, కాకులారం అశోక్, వట్టమ్ రతన్ కుమార్ గుప్తా,రవికుమార్ గౌడ్ పాల్గొన్నారు.

## కోర్టు ముందు డబ్బా తొలగింపుపై అధికారుల నిర్లక్ష్యం


మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జూలై 13 (ప్రజా జ్యోతి): కోర్టు ముందు ప్రశాంత వాతావరణము ఉండాలని కోర్టు ప్రారంభంలో మున్సిపల్ తాసిల్దార్ కు జడ్జి ఇచ్చిన ఆదేశాలను పక్కకు పెట్టి కోర్టుకు అడ్డంగా డబ్బాలు వేయడమేంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. నారాయణపేట జిల్లా మఖ్తల్ మండల కేంద్రంలోని ప్రారంభమైనటువంటి కోర్టు కోసం గతంలో కొందరు తమ ఉపాధిని వదులుకొని కోర్టుకు అడ్డంగా ఉన్న డబ్బాలను తొలగించి స్థలాన్ని కేటాయించగా ఈరోజు అదే కోర్టు ముందు ప్రశాంత వాతావరణానికి భంగం కలిగించేందుకు అడ్డంగా డబ్బా సరైంది కాదని,కోర్టు ప్రాంగణం ప్రశాంతంగా ఉండాల్సిన ప్రదేశం. అలాంటి చోట డబ్బా ఏర్పాటుచేసి రెండు వారాలు గడుస్తున్నా కూడా ఎలాంటి చర్యలు తీసుకోకుండా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఇప్పటికైనా సంబంధిత అధికారులు, కోర్టు అధికారులు స్పందించి కోర్టు ముందు ఉన్న డబ్బాను తొలగించి న్యాయస్థానాన్ని గౌరవించుకునేలా చర్యలు చేపట్టాలని మఖ్తల్ పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు.



## నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ

చిన్నంబావి, జూలై 13 (ప్రజా జ్యోతి)

జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని చిన్నంబావి మండల కేంద్రంలోని కేడీఆర్ గ్రామర్ స్కూల్ విద్యార్థులకు ఆల్బెండజోల్ (నులిపురుగుల నివారణ) మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ. నులిపురుగుల నివారణ ద్వారా పిల్లల ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు జీర్ణక్రియ సక్రమంగా జరిగి శారీరక ఎదుగుదలకు దోహదపడుతుందని తెలిపారు.ఏఎన్ఎం మాట్లాడుతూ. విద్యార్థులకు మాత్రల వినియోగం, వాటి ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. నులిపురుగులు, ఇతర పరాన్నజీవుల వల్ల వచ్చే వ్యాధులను నివారించడంలో ఆల్బెండజోల్ మాత్రలు ప్రభావవంతంగా పనిచేస్తాయని వివరించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం, ప్రిన్సిపల్ రవీందర్ రెడ్డి, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



# వెన్నచేడ్ గ్రామంలో జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం

**గండీడ్, జూలై 13 (ప్రజాజ్యోతి):**
మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండలంలోని వెన్నచేడ్ గ్రామంలో జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని 1వ తరగతి నుంచి 2వ సంవత్సరం ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను ఆరోగ్య సిబ్బంది పంపిణీ చేశారు.
కార్యక్రమంలో పాల్గొన్న వైద్య సిబ్బంది మాట్లాడుతూ, చిన్నారుల్లో నులిపురుగుల సమస్యను నివారించడం ద్వారా పోషకాహార లోపం, రక్తహీనత, ఎదుగుదల మందగించడం వంటి సమస్యలను తగ్గించవచ్చని తెలిపారు. ప్రతి అర్హత కలిగిన విద్యార్థి తప్పనిసరిగా ఆల్బెండజోల్ మాత్రను తీసుకోవాలని సూచించారు. మాత్రను తీసుకోవడం వల్ల ఎలాంటి భయాందోళన అవసరం లేదని, ఇది ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా ఉచితంగా అందజేస్తున్నట్లు వివరించారు.అదేవిధంగా తల్లిదండ్రులు పిల్లల వ్యక్తిగత పరిశుభ్రత, చేతులు శుభ్రంగా కడుక్కోవడం, గోర్లు చిన్నగా ఉంచడం, పరిశుభ్రమైన ఆహారం తీసుకోవడం వంటి అలవాట్లు పెంపొందించేలా కృషి చేయాలని ఆరోగ్య సిబ్బంది అవగాహన కల్పించారు.



నులి పురుగుల నివారణ ద్వారా పిల్లల ఆరోగ్యం మెరుగుపడి చదువులోనూ మంచి ఫలితాలు సాధించగలరని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మీనా డాక్టర్ వెంకటేష్, హెచ్‌వీ సుగుణ, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది.

# ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ

**నారాయణపేట, ప్రతినిధి జూలై 13 (ప్రజా జ్యోతి)**



ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆ ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నేడు నారాయణపేటలో అవగాహన ర్యాలీ ఆర్డీఓ కార్యాలయం నుండి జిల్లాపాత దవాఖాన వరకు కొనసాగింది. ఈ కార్యక్రమానికి ఉప జిల్లా వైద్య ఆ ఆరోగ్య అధికారి డా. కె. సిద్దప్ప ముఖ్య అతిథిగా హాజరై ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా డా. కె. సిద్దప్ప మాట్లాడుతూ, ప్రపంచ జనాభా దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశ్యం జనాభా పెరుగుదల వల్ల ఏర్పడే సామాజిక, ఆర్థిక, ఆరోగ్య సమస్యలపై ప్రజల్లో అవగాహన కల్పించడం అని తెలిపారు. ప్రతి దంపతులు కుటుంబ నియంత్రణ పద్ధతులను అవలంబించి, ఆరోగ్యకరమైన చిన్న కుటుంబాన్ని ఏర్పరచుకోవాలని సూచించారు. డాక్టర్ సుధేష్ణ ప్రోగ్రామ్ అధికారి గారు మాట్లాడుతూ బిడ్డకు బిడ్డకు మధ్య ఎడం పాటించడం(కనీసం మూడు సంవత్సరాలు)వలన ఆరోగ్యకరమైన,నైపుణ్యతను కలిగిన బిడ్డను పెంపొందించడం జరుగుతుందని తెలిపారు. మరియు తల్లి--శిశు ఆరోగ్య పరిరక్షణ, కుటుంబ సంక్షేమ సేవలను ప్రభుత్వ ఆరోగ్య సంస్థల ద్వారా ఉచితంగా పొందవచ్చని తెలిపారు. ర్యాలీలో పాల్గొన్న వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు మరియు ఇతర ఆరోగ్య సిబ్బంది " పిల్లలకు సరైన అంతరం ఉంటే కుటుంబాలు ఆరోగ్యంగా మరియు నైపుణ్యంతో ఉంటాయి" "చిన్న కుటుంబం -- సంతోషకరమైన కుటుంబం", "కుటుంబ నియంత్రణతో ఆరోగ్యకరమైన సమాజం", "ప్రణాళికాబద్ధమైన కుటుంబమే అభివృద్ధికి పునాది" వంటి నినాదాలతో ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డా సుధేష్ణ, డా. లక్ష్మీ కాంత్, వైద్యదికారి డా తిరుపతి, కోఆర్డినేటర్లు అశోక్ కుమార్, విజయ్ కుమార్, అరవింద్ కుమార్ , సురేష్ ,గాంచీ జానకమ్మ, సూపర్‌వైజర్లు, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.
జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమ ప్రారంభోత్సవం ఈరోజు నారాయణపేట పట్టణంలో జిల్లా ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల లో మున్సిపల్ చైర్మన్ కొండ శ్వేత మరియు వైస్ చైర్మన్ మంజుల గార్లు ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై ఆల్బెండ జోల్ మాత్రలను పిల్లలకు వేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ కే సిద్దప్ప. ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సాయిరాం డాక్టర్ లక్ష్మీకాంత్, డాక్టర్ సుధేష్ణ, డాక్టర్ సత్య ప్రకాష్, జిల్లా కోఆర్డినేటర్లు మరియు ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

# సాలార్ నగర్‌లో ఓటర్లకు అవగాహన కల్పిస్తున్న భారతీయ జనతా పార్టీ బీఎల్‌ఏ బంటు కృష్ణయ్య

**గండీడ్, జూలై 13 (ప్రజాజ్యోతి):**



గండీడ్ మండల పరిధిలోని సాలార్ నగర్ గ్రామంలో భారతీయ జనతా పార్టీ బూత్ స్థాయి ప్రతినిధి (బీఎల్‌ఏ)గా నియమితులైన బంటు కృష్ణయ్య తన బూత్ పరిధిలోని ఓటర్లకు ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై అవగాహన కల్పిస్తూ ఇంటింటికీ వెళ్లి సేవలు అందిస్తున్నారు. ఈ సందర్భంగా కొత్త ఓటరు నమోదు, పేర్ల సవరణ, చిరునామా మార్పు, మరణించిన లేదా ఇతర ప్రాంతాలకు మారిన వారి పేర్ల తొలగింపు వంటి అంశాలపై ప్రజలకు వివరించి, అవసరమైన దరఖాస్తులను స్వీకరించి సంబంధిత అధికారులకు అందజేస్తున్నారు.
అలాగే ఓటర్లకు ఎదురయ్యే సమస్యలను తెలుసుకొని, వాటి పరిష్కారానికి అవసరమైన సూచనలు అందిస్తూ ప్రక్రియ సజావుగా పూర్తయ్యేలా సహకరిస్తున్నారు. ప్రతి అర్హుడైన పౌరుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఓటరు జాబితాలో తమ వివరాలను పరిశీలించి అవసరమైన మార్పులు చేయించుకోవాలని బీఎల్‌ఏ బంటు కృష్ణయ్య సూచించారు.
ప్రజలు ఈ ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఓటరు వివరాలను సక్రమంగా నమోదు చేసుకోవాలని ఆయన కోరారు.

# వెన్నచేడ్ శివాలయంలో భక్తిశ్రద్ధలతో మహా శివాభిషేకం

### మాస శివరాత్రి--ఆరుద్ర నక్షత్రం--సోమవారం అరుదైన యోగంలో విశేష పూజలు

**గండీడ్, జూలై 13 (ప్రజాజ్యోతి):**
గండీడ్ మండలంలోని వెన్నచేడ్ గ్రామ శివాలయంలో సోమవారం సాయంత్రం అత్యంత వైభవంగా మహా శివాభిషేక మహోత్సవం నిర్వహించారు. ఎన్నో సంవత్సరాలకు ఒకసారి మాత్రమే కలిసివచ్చే మాస శివరాత్రి, ఆరుద్ర నక్షత్రం, సోమవారం అనే అత్యంత పవిత్ర యోగాన్ని పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు, రుద్రాభిషేకం, మహాన్యాస పూర్వక శివాభిషేకం, బిల్వార్చన, హారతులు ఘనంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా గ్రామానికి చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పరమేశ్వరునికి పాలు, పెరుగు, తేనె, కొబ్బరి నీరు, పండ్ల రసాలతో అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆలయ ప్రాంగణం శివనామస్మరణతో మారుమోగగా, భక్తులందరూ "ఓం నమః శివాయ" నామజపంతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించారు.
గ్రామ శివాలయ అర్చకులు జంగం సదాశివ అయ్యగారు వేదమంత్రోచ్చారణల నడుమ ప్రత్యేక పూజలను నిర్వహించి, శివారాధన విశిష్టతను భక్తులకు వివరించారు. ఈ పవిత్ర సందర్భంగా స్వామివారి ఆశీస్సులతో ప్రతి కుటుంబానికి ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు.
కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో శివారాధన చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.



# నులిపురుగులు వద్దు - ఆరోగ్యం ముద్దు

### పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భారతి పొట్టలో పురుగులు ఉంటే - పిల్లల ఎదుగుదల ఆగుతుంది జాజాపూర్ పల్లె వెలుగు డాక్టర్ శృతి

**నారాయణపేట ప్రతినిధి జూలై 13 (ప్రజా జ్యోతి)**
సోమవారం రోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ లో జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవ సందర్భంగా పాఠశాలలో 320 మంది విద్యార్థులకు ఆల్బండజోల్ టాబ్లెట్లు విద్యార్థులకు వేయడం జరిగింది జాజాపూర్ పల్లె వెలుగు డాక్టర్ శృతి మాట్లాడుతూ చిన్నారులపై నులి పురుగులు తీవ్ర ప్రభావం చూపుతాయని ఇది కడుపులో చేరి పిల్లల్లో రక్తహీనత నీరసం పోషకాహార లోపం ఆకలి మందలించడం కడుపునొప్పి వికారం వాంతులు ఏర్పడి తీవ్రమైన అనారోగ్యానికి గురి అవుతారని వీటి నివారణకు ఒక మాత్ర వేసుకుంటే పరిష్కారం లభిస్తుందని ఆల్బండజోల్ మాత్ర పిల్లల ఆరోగ్యవంతమైన జీవితానికి భరోసా ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వము జూలై 13న జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని తెలిపారు
పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భారతి మాట్లాడుతూ పరిశుభ్రతను పాటించడం ద్వారా నులి పురుగుల నివారించే అవకాశం ఉంటుంది ముఖ్యంగా ప్రతి విద్యార్థి భోజనం చేసే ముందు కాళ్లు చేతులు శుభ్రపరచుకోవాలని పరిశుభ్రమైన మరుగుదొడ్లను ఉపయోగించాలని ప్రతిరోజు ఇండల్లో మరుగుదొడ్లను శుభ్రంగా చేసుకోవాలని కాళ్లకు చెప్పులు బూట్లు ఉపయోగించుకోవాలని సురక్షితమైన పరిశుభ్రమైన నీరు మాత్రమే తాగాలని పూర్తిగా ఉడికిన ఆహార పదార్థాలను మాత్రమే తీసుకోవాలి ఆహార పదార్థాలపై మూతలు ఉండేటట్లు చూసుకోవాలి పరిశుభ్రమైన నీటితో కూరగాయలు పండ్లు కడిగిన తర్వాత వినియోగించుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం అరుణ ఆశా వర్కర్లు జయమ్మ మంజుల అరుణ మరియు పాఠశాల సిబ్బంది భాను ప్రకాష్ లక్ష్మణ్ నిర్మల పాల్గొన్నారు



# అవుట్ సోర్సింగ్ నియామకాల్లో... పారదర్శకత ఎక్కడ..?

**-- నాగర్ కర్నూల్ మైనార్టీ గురుకులంలో అర్హత లేకున్న నియామకాలు**
**-- మైనార్టీ గురుకులంలో ఆర్టిఐ యాక్ట్ లో అడిగిన ప్రశ్నలకు పొంతన లేదు**
**-- అటెండర్ ఎస్కే మహబూబ్ నియామకం పై ఆర్ టి ఐ యాక్ట్ వేషం**
**--- ఆర్టిఐ యాక్ట్ లో అర్జీ కోరిన నాగర్ కర్నూలు వాసి ధర్వేష్**

**నాగర్ కర్నూల్ జులై 13 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో అటెండర్ నియామకాల్లో... అర్హత లేని వ్యక్తికి ఔట్సోర్సింగ్ లో ఎలా నియమించారని ప్రశ్నిస్తూ, ఆర్ టి ఐ యాక్ట్ లో వివరణ కోరినట్టు నాగర్కర్నూల్ పట్టణానికి చెందిన ధర్వేశ్ స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా 2021 ఔట్సోర్సింగ్ నియామకాల్లో నాగర్ కర్నూల్ పట్టణానికి చెందిన ఎస్కే మహబూబ్ ను విద్యార్హతలు లేకున్నా ఔట్సోర్సింగ్ లో నియామకాలు ఎలా జరగాయని ప్రశ్నిస్తూ, ఆర్టిఐ యాక్ట్ వేయడం జరిగిందని ధర్వేశ్ పేర్కొన్నారు. ఆర్ టి ఐ యాక్ట్ లో మైనార్టీ జిల్లా అధికారిని కోరగా... పొంతన లేని సమాధానం ఇవ్వడం జరిగిందని ఆరోపించారు. జిల్లా మైనార్టీ అధికారులు స్పందించకపోతే గ్రీవెన్స్ కి వెళ్లి ఫిర్యాదు చేస్తామని అన్నారు. నాగర్ కర్నూల్ మైనార్టీ గురుకుల పాఠశాలలో అన్ని సవ్యంగా జరగడంలేదని... సంబంధిత శాఖ ఉన్నత అధికారులు పాఠశాలను సందర్శించి క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే తప్ప, వాస్తవాలు బయటికి రావని వ్యాఖ్యానించారు.

తమ మీద అవస్థ ఆరోపణలు చేస్తూ ఆర్టిఏ యాక్ట్ వేశారు: ఎస్కే మహబూబ్ అటెండర్

గతంలో మైనార్టీ స్కూల్లో... వార్డెంగా విధులు నిర్వహించిన ధర్వేశ్ తమపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని అటెండర్ మహబూబ్ స్పష్టం చేశారు. తనకు ఔట్సోర్సింగ్ ఏజెన్సీ వారు నియమాకాల్లో ఎలాంటి విద్యా అర్హతలు లేకున్నా నియమించారని ఆరోపించడంలో వాస్తవం లేదని.. తమ వద్ద ఇంటర్ వరకు చదివిన ఆరోపించడంలోసర్టిఫికెట్లు ఉన్నాయని మీడియా ద్వారా బహిర్గతం చేస్తామని ఆయన వెల్లడించారు.

నాగర్ కర్నూల్ మైనార్టీ గురుకులంలో విద్యా అర్హతలు లేని వ్యక్తికి అటెండర్ గా నియమించారు: ఆర్టిఐ యాక్ట్ అర్జీదారుడు ధర్వేష్

2021లో నాగర్ కర్నూల్ మైనార్టీ గురుకులంలో ఎలాంటి అర్హతలు లేని మహబూబ్ ను ఎలా నియమించారని, మైనార్టీ సంబంధించిన శాఖ బీఎండబ్ల్యూఓ అధికారులకు ప్రశ్నించిన.. పొంతన లేని సమాధానాలు చెపుతూ దాటవేత ధోరణి అవలంబించడం ద్వారా ఆర్టిఐ యాక్ట్ వివరాలు కోరడం జరిగిందని ధర్వేష్ స్పష్టం చేశారు. అతనికి ఏ ఏజెన్సీ ద్వారా నియమకాలు చేపట్టారు.. దానికి సంబంధించిన విద్యా అర్హతలు నియమ నిబంధనలు ఏమిటి? ఏ ప్రతిపాదికనా నియమించారు..! తమకు తెల్పాలని ఆర్టిఏ యాక్ట్ అర్జీ దారుడు కోరడం జరిగింది.

# హెల్త్ టెస్టులు పేరుతో 750 కోట్లకు పైగా దుర్వినియోగం

**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్**



భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డు ద్వారా సిఎస్సి సంస్థ హెల్త్ టెస్టుల పేరుతో 750 కోట్లకు పైగా దుర్వినియోగం చేసిందని తెలంగాణ బిల్డింగ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బిలి నిక్సన్ ఆరోపించారు సోమవారంనాడు మండల కేంద్రంలోని బొల్లారం గ్రామంలో భవన నిర్మాణ కార్మికుల సమావేశం సిఐటియు మండల కన్వీనర్ బాల గౌడ్ అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు అవసరం లేకున్నా హెల్త్ టెస్టులు చేయించుకోకపోతే లేబర్ కార్డులు తొలగిస్తామని కార్మికులను బెదిరిస్తూ టెస్టులు చేస్తున్నారని వారు ఆరోపించారు 33 జిల్లాల్లో ఏడు కేంద్రాలను ఎంపిక చేసుకొని ఏడు మంది ల్యాబ్ మేనేజర్లను పెట్టి ఈ టెస్టులు చేస్తున్నారని పేర్కొన్నారు ఒక కార్మికునికి టెస్ట్ చేస్తే 3256 సిఎస్సి సంస్థబోర్డు నుండి చెల్లిస్తున్నారని ఇప్పటివరకు వెల్ఫేర్ బోర్డు నుండి 750 కోట్లకు పైగా టెస్టుల పేరుతో నిధులను దుబారా చేశారని ఆయన పేర్కొన్నారు ఈ టెస్ట్ లవల్ల కార్మికులకు ఎలాంటి ఉపయోగం లేదని ఆయన చెప్పారు భావన నిర్మాణం వెల్ఫేర్ బోర్డు స్కీములను ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వద్దని హెల్త్ టెస్టులను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు సహజ మరణానికి 5 లక్షల కు పెంచాలని ఇతర పెండింగ్ సమస్యలు పరిష్కారం చేయాలని కోరారు 55 సంవత్సరాలు నిండిన కార్మికులకు పెన్షన్ నెలకు 6000 రూపాయలు ఇవ్వాలని పిల్లల చదువులకు స్కాలర్షిప్లు గృహ వసతి అడ్డాల దగ్గర మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు వెల్ఫేర్ బోర్డు అడ్వైజర్ కమిటీని వెంటనే నియమించాలని సెస్ నిధులు కార్మికుల సంక్షేమం కోసమే ఖర్చు చేయాలని ఆయన డిమాండ్ చేశారు గత ప్రభుత్వం అసెంబ్లీలో ఇచ్చిన హామీ ప్రకారం భవన నిర్మాణ కార్మికులకు మోటార్ సైకిల్ ఇవ్వాలని అర్హత కలిగిన భవన నిర్మాణ కార్మికులకు నమోదు చేసుకున్న 15 రోజుల్లోగా లేబర్ కార్డులు అందించాలని విచారణ పేరుతో కాలయాపన చేయవద్దని ఆయన పేర్కొన్నారు ఈ సమస్యలో భవన నిర్మాణం కార్మిక సంఘం అధ్యక్షులు జి ఈశ్వర్ఉపాధ్యక్షులు బి బాల పిరు ప్రధాన కార్యదర్శి బుడ్డయ్య, సహకార దర్శి కురుమయ్య,కోశాధికారి కృష్ణయ్య, సలహాదారులు జి శివరాములు, బి రాములు, శివుడు, డిరాములు, కే బుడ్డయ్య, కే బాలరాజు,కె చిన్న కురుమయ్య, తదితరులు పాల్గొన్నారు

# అతి పురాతనమైన ప్రాక్టీసింగ్ ఉన్నంత పాఠశాల సమస్య పైన కలెక్టర్ ఆఫీస్ లో ప్రజావాణిలో వినతి

**నారాయణపేట ప్రతినిధి జూలై 13 (ప్రజా జ్యోతి)**

ఈరోజు భారతీయ విద్యార్థి పరిషత్, నారాయణపేట శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు మాట్లాడుతూ నారాయణపేటలోని అతి పురాతనమైన పాఠశాల అయిన ప్రాక్టీసింగ్ ఉన్నంత పాఠశాల (ఊనూ) శివాజీ నగర్ లోని పాఠశాల60 సంవత్సరాలు నుండి ఉన్నది కానీ పురాతమైనందున అట్టి పాఠశాలను ప్రస్తుతం ఉన్న బిల్డింగ్ నుండి యాదగిరి రోడ్డుకు మార్చాలని విద్యాశాఖ వారు ఆలోచిస్తున్నారు ఒకవేళ యాదగిరి రోడ్లోకి మార్చినట్లయితే ప్రస్తుతం ఉన్న పరిసర ప్రాంత విద్యార్థుల ఇట్టి పాఠశాలకు దూరం అవుతుందని భావన తో వారు పాఠశాలకు వెళ్లలేరు దీనితో పాఠశాల విద్యార్థులు సంకగణియంగా పడిపోయింది ఇట్టి పాఠశాల నిర్మాణ ప్రభుత్వము కూడా సిద్ధంగా ఉన్నది కానీ ప్రభుత్వ స్థలం లేక నిర్మాణం చేపట్టలేదు .

కాబట్టి అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఒకటే కోరుతుంది ప్రస్తుతం పాఠశాల ఉన్న దగ్గర్లోనే ఎక్కడైనా ప్రభుత్వ స్థలం గుర్తించి అట్టి స్థలం లోనే పాఠశాల కేటాయించి పాఠశాల నిర్మాణము చేయగలరని కోరడం జరిగినది ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ నరేష్ నగర కార్యదర్శి సతీష్, చరణ్ రెడ్డి, ఇంతియాజ్ పాల్గొనడం జరిగింది.




# కొప్పునూర్‌లో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు



**చిన్నంబావి, జూలై 13 (ప్రజా జ్యోతి)**

జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా చిన్నంబావి మండలంలోని కొప్పునూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. తహసీల్దార్ శ్రీనివాస్, సర్పంచ్ వడ్డెమాన్ బిచ్చన్న, మాజీ సర్పంచ్ జంగ బిచుపల్లి యాదవ్ పాల్గొని మాత్రలు అందజేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ, 1 నుంచి 19 ఏళ్లలోపు పిల్లలు ఆల్బెండజోల్ మాత్రలు తీసుకోవడం వల్ల నులిపురుగుల నివారణతో పాటు పోషకాహార లోపం, రక్తహీనత తగ్గి ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు దోహదపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఏఎన్ఎం జయమ్మ, ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ నేషనల్ అవార్డును అందుకున్న యాంకి రమేష్ యాంకి

**నర్వ జుల ఈ 13 ప్రజాజ్యోతి**




డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవా రాష్ట్ర నాయకులు మరియు తెలంగాణ ఆది హిందూ ప్రజల జేఏసీ మహబూబ్ నగర్ జిల్లా చైర్మన్ ) తెలియజేయునది ఏమనగా , నాకు బహుజన సాహిత్య ఆకాడమి నేషనల్ కమిటీ వారు ఎస్ టి సి బి సి ఇతర సమాజానికి నా వంతుగా చేసినటువంటి సేవా కార్యక్రమాలను గుర్తించి13-06-2026 న హైద్రాబాద్ లోని బహుజన సాహిత్య ఆకాడమి జాతీయ కార్యాలయంలో జాతీయ అధ్యక్షులు అయినటువంటి " నల్లా రాధకృష్ణ " గారి చేతులమీదుగా " డా.బి.ఆర్. అంబేద్కర్ జాతీయ సేవా రత్న ఆవార్డు పత్రాన్ని అందజేయడం జరిగినది. అని మీకు తెలియజేయుచున్నాను.

# అమర రాజా అడ్వాన్స్డ్ సెల్ టెక్నాలజీస్‌లో సీఎం పర్యటన ఏర్పాట్ల పరిశీలన

**మహబూబ్‌నగర్, జూలై 13 (ప్రజా జ్యోతి బ్యూరో):**

దివిటిపల్లిలోని అమర రాజా అడ్వాన్స్డ్ సెల్ టెక్నాలజీస్ సంస్థలో ఏర్పాటు చేసిన కస్టమర్ క్వాలిఫికేషన్ ప్లాంట్ను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఈ నెల 15న ప్రారంభించనున్న నేపథ్యంలో, సోమవారం టీజీఐఐసీ వైస్ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ కె. శశాంక జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తాతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్లాంట్‌లో జరుగుతున్న ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించిన ఆయన, ప్రారంభోత్సవ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని కంపెనీ ప్రతినిధులకు సూచించారు. ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట అసిస్టెంట్ కలెక్టర్ (అండర్ ట్రైనీ) సాయి శివాని, ఆర్డీఓ నవీన్, కంపెనీ ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# వ్యసనాలకు దూరమే విజయానికి తొలి అడుగు

**- 'యాంటీ డ్రగ్ సోల్జర్'లుగా విద్యార్థులు ముందుకు రావాలి**

**- 400 మంది విద్యార్థులతో పోలీసుల అవగాహన కార్యక్రమం**



వనపర్తి, జూలై 13 (ప్రజాజ్యోతి):
మాదకద్రవ్యాలకు దూరంగా ఉండటమే ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు మార్గమని, ప్రతి విద్యార్థి "యాంటీ డ్రగ్ సోల్జర్"గా మారి సమాజంలో చైతన్యం తీసుకురావాలని వనపర్తి డీసీఆర్బీ డీఎస్పీ బాలాజీ నాయక్ పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ సునిత రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం వనపర్తి ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో మాదకద్రవ్యాల నిర్మూలన, విద్యార్థినుల భద్రత, మహిళల రక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, పతకాలు, 'యాంటీ డ్రగ్ సోల్జర్' సర్టిఫికెట్లను డీఎస్పీ బాలాజీ నాయక్, ఎస్సై అంజాద్, కళాశాల ప్రిన్సిపాల్ నవీన, వైస్ ప్రిన్సిపాల్ సంయుక్తంగా అందజేశారు. ఈ సందర్భంగా బాలాజీ నాయక్ మాట్లాడుతూ.. మాదకద్రవ్యాలు యువత భవిష్యత్తును నాశనం చేసే సామాజిక మహమ్మారి అని పేర్కొన్నారు. ఒకసారి వ్యసనాలకు బానిసైతే విద్య, ఆరోగ్యం, కుటుంబ బంధాలు, జీవిత లక్ష్యాలన్నీ దెబ్బతింటాయని హెచ్చరించారు. యువత తమ లక్ష్యాలపై దృష్టి సారించి వ్యసనాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థినుల భద్రతపై కూడా అవగాహన కల్పించిన ఆయన.. ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్, సైబర్ వేధింపులు వంటి ఘటనలు ఎదురైతే భయపడకుండా వెంటనే పోలీసులను ఆశ్రయించాలని సూచించారు. ప్రభుత్వం అందుబాటులో ఉంచిన 1908 టోల్‌ఫ్రీ సేవలను అవసరమైనప్పుడు వినియోగించుకోవాలని తెలిపారు. మహిళల భద్రత, యువత సంక్షేమం, మాదకద్రవ్యాల నిర్మూలనకు పోలీసు శాఖ కట్టుబడి పనిచేస్తోందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొనగా, సుమారు 400 మంది విద్యార్థులు హాజరయ్యారు.

# పాలకులు మారిన... జర్నలిస్టుల తలరాత మారాలే

**-- విజయవంతమైన కలెక్టరేట్ ముట్టడి**

**-- జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమం ఉధృతం చేస్తాం**

**--- టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాటికొండ కృష్ణ**



నాగర్ కర్నూల్ జూలై 13 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)
తెలంగాణ రాష్ట్రంలో పాలకులు మారుతున్న, జర్నలిస్టుల తలరాతలు మారడం లేదని టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాటికొండ కృష్ణ స్పష్టం చేశారు.జర్నలిస్టుల పెండింగ్ సమస్యల పరిష్కారం కోరుతూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ -( టి డబ్ల్యూ జేఎఫ్)ఆధ్వర్యంలో సోమవారం నాగర్‌కర్నూల్ కలెక్టరేట్ జర్నలిస్టుల పక్షాన చేపట్టిన కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం విజయవంతమైంది . జిల్లాలో వర్కింగ్ జర్నలిస్టులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు ప్రభుత్వానికి,ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజల అభివృద్ధి,సంక్షేమం కోసం కృషి చేస్తున్నారు.ఎండనక,వాననక విధుల్లో ఉంటున్నారు.తెలంగాణ ఉద్యమంలోనూ ప్రాణాలకు తెగించి పోరాడారు.ఉద్యమం సందర్భంగా,ఆ తరువాత కూడా వందలాది మంది చనిపోయారు. కానీ జర్నలిస్టుల బతుకుల్లో మాత్రం ఎలాంటి అభివృద్ధి కనిపించడం లేదు.ఉన్న రెండు వర్కింగ్ జర్నలిస్టు చట్టాలను యూనియన్ గవర్నమెంట్ కోడ్‌ల కింద మార్చేసి హక్కులను కాల రాసిందని తాటికొండ కృష్ణ ఆరోపించారు .అటు కేంద్ర ప్రభుత్వం, ఇటు రాష్ట్ర ప్రభుత్వం నుంచి అభివృద్ధి, సంక్షేమ పథకాలు జర్నలిస్టులకు అందడం లేదు.చివరకు వృత్తి నిర్వహణకు కావాల్సిన అక్రిడిటేషన్ కార్డులు సైతం సకాలంలో ఇవ్వడం లేదు. అనేక ఉద్యమాల ఫలితంగా గత రెండు నెలల నుంచి అక్రిడిటేషన్ కార్డులు జారీ చేస్తున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇవ్వాలనేది టిడబ్ల్యూజేఎఫ్ ప్రధాన ఉద్దేశం. రాష్ట్ర,జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కమిటీల్లో ఒకే యూనియన్‌కు అవకాశం ఇవ్వడం వల్ల అన్యాయం జరుగుతోందని టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు పరిపూర్ణం వెంకటస్వామి ఆవేదన వ్యక్తం చేశారు.
టి డబ్ల్యూ ప్రధాన డిమాండ్లు ఇలా ఉన్నాయి
1.అక్రిడిటేషన్ కార్డులు అర్హులైన ప్రతి ఒక్క జర్నలిస్టుకు త్వరితగతిన కార్డులు జారీ చేయాలి.
2.అక్రిడిటేషన్ కమిటీ–
ఒకే యూనియన్ నుంచి ప్రాతినిధ్యం వహించే వారిని కమిటీ నుంచి తొలగించి, అన్ని సంఘాలకు సమాన ప్రాతినిధ్యం కల్పించాలి.
3.హెల్త్ కార్డులు–
ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో జర్నలిస్టులకు హెల్త్ కార్డులు ఇవ్వాలి.కంట్రిబ్యూషన్ ప్రభుత్వమే చెల్లించాలి.
4 ఇండ్ల స్థలాలు
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు యుద్ధప్రాతిపదికన కేటాయించాలి.
5.మహిళా జర్నలిస్టుల భద్రత
రాత్రిపూట పనిచేసే మహిళా జర్నలిస్టులకు కార్యాలయం నుంచి ఇంటి వరకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించాలి. లైంగిక వేధింపుల నిరోధక కమిటీలను ఏర్పాటు చేయాలి.
6.ఉచిత రవాణా
జర్నలిస్టులకు ఆర్టీసీ మెట్రో పాసులను ఉచితంగా అందజేయాలి.
7.రైల్వే పాసులు
కరోనాకు ముందు ఉన్న రైల్వే పాసుల సౌకర్యాన్ని పునరుద్ధరించేలా కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలి.
8.చిన్న పత్రికలు
ఉమ్మడి జిల్లాలోని మండల కేంద్రాలలో చిన్న పత్రికలకు అక్రిడిటేషన్ కార్డులు,ప్రభుత్వ ప్రకటనలు ఇవ్వాలి. పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి.పై సమస్యలపై వెంటనే స్పందించి సానుకూలంగా పరిష్కరించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాటికొండ కృష్ణ కౌన్సిల్ సభ్యులు రామచందర్ జిల్లా అధ్యక్షుడు ఏ.పరిపూర్ణం,జిల్లా ప్రధాన కార్యదర్శి పి. వెంకటస్వామి,జిల్లా కోశాధికారి బాదం పరమేశ్వర్,ఉపాధ్యక్షుడు సయ్యద్ షఫీ, గడ్డం బంగారయ్య,వి.మల్లేష్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నవీన్ హౌదేకర్,బచ్చులకూర కుర్మయ్య,వల్లభ శ్రీనివాసులు,నరేష్, పరుశురాము,జితేందర్,మల్లేష్ చారకొండ వెంకటేష్,సీనియర్ జర్నలిస్టు టీ డబ్ల్యూ జె ఎఫ్ రాష్ట్ర నాయకులు మల్లికార్జున,పెరుమల స్వామి,గోవిందు, శ్రావణ్, వివిధ మండలాల తాలూకా రిపోర్టర్లు పాల్గొన్నారు

## గుడిసెల్లో నివసిస్తున్న కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లు

నర్వ జూలై 13 ప్రజా జ్యోతి
గుడిసెలో నివసిస్తున్న ప్రతి పేద కుటుంబానికి పక్కాగా ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేస్తామని ఎంపీడీవో శ్రీనివాసులు సోమవారం తెలిపారు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ఇందిరమ్మ ఇల్లును మండలంలోని 19 గ్రామాలలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మూడు బృందాలుగా ప్రత్యేక అధికారులతో గ్రామాలు ఇంటింటి సర్వే చేసి లబ్ధిదారులను ఎంపీ ప్రక్రియను ప్రారంభిస్తున్నామని తెలిపారు , ఆయా గ్రామాల సర్పంచులు కార్యదర్శులు మండల అధికారులకు సహకరించాలని తెలిపారు



## చిన్నవార్వాల్ ప్రాథమిక పాఠశాలలో ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ



గండీడ్, జూలై 13 (ప్రజాజ్యోతి):
మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండలంలోని చిన్నవార్వాల్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సోమవారం జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి వరకు విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేసి వేయించారు.
ఈ సందర్భంగా విద్యార్థులకు నులిపురుగుల నివారణ, వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యకరమైన అలవాట్లపై అవగాహన కల్పించారు. పిల్లలు ఆరోగ్యంగా ఉండేందుకు ప్రతి సంవత్సరం నులిపురుగుల నివారణ మాత్రలు తప్పనిసరిగా తీసుకోవాలని ఉపాధ్యాయులు సూచించారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అంగడి అరుణదేవి, ఉపాధ్యాయులు పగిద్యాల బోరు కృష్ణయ్య, బి. మల్లేష్, కె. వెంకటయ్య, ప్రీ-ప్రైమరీ ఉపాధ్యాయురాలు దాసరి వసంత, ఆశా వర్కర్ కావలి మంజుల, ప్రీ-ప్రైమరీ ఆయా శిరీష తదితరులు పాల్గొన్నారు.

## బాలబాలికలకు ఆల్బెండజోల్ టాబ్లెట్లు పంపిణీ



విపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్ . మండల కేంద్రంలోని ప్రాథమిక మరియు ఉన్నత మరియు జిల్లా పరిషత్ పాఠశాలలో సోమవారం రోజు జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా గ్రామ సర్పంచ్ మీసాల పార్వతమ్మ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో ఒక్క సంవత్సరం నుండి 19 సంవత్సరాల లోపు బాలబాలికలకు ఆల్బెండజోల్ టాబ్లెట్లను పంపిణీ చేసి వేయించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నులిపురుగుల నివారణ ద్వారా పిల్లలలో రక్తహీనత పోషకాహార లోపం తగ్గి శారీరక మానసిక ఎదుగుదల మెరుగుపడుతుందని తెలిపారు ప్రతి ఏడాది ప్రభుత్వం నిర్వహించే ఈ కార్యక్రమాన్ని తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు భాను ప్రకాష్ సాయి లత భారతి ఉపాధ్యాయులు సిఆర్పి వెంకటేష్ వైద్య సిబ్బంది ఆశ వర్కర్లు రాణి రాధా విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వానల కోసం శివలింగానికి జలాభిషేకం

చిన్నంబావి, జూలై 13 (ప్రజాజ్యోతి)
వర్షాలు కురిసి పంటలు బాగుపడాలని కోరుతూ చిన్నంబావి మండలం గూడెం గ్రామ ప్రజలు ఆదివారం భక్తిశ్రద్ధలతో శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వరుసగా వర్షాలు లేకపోవడంతో పొలాల్లో వేసిన విత్తనాలు మొలవకపోవడం, మొలిచిన పంటలు కూడా ఎండిపోతుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.ఈ నేపథ్యంలో గ్రామస్తులంతా కలిసి శివాలయానికి చేరుకుని శివలింగానికి జలాభిషేకం నిర్వహించారు. శివలింగం పూర్తిగా నీటిలో మునిగేలా బిందెలతో నీటిని పోస్తూ మంచి వర్షాలు కురిపించాలని పరమేశ్వరుడిని ప్రార్థించారు. అనంతరం పురుషులు భజనలు నిర్వహించగా, మహిళలు బొడ్డెమ్మ ఆటలు ఆడుతూ వరుణదేవుడిని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ దేవాదాయ కమిటీ సభ్యులు మేకల చిన్న ఉషన్, తూముకుంట కుర్మయ్య, గొందిపర్ల శివుడు, కోటి వెంకటేశ్వర శెట్టి, మేకల బీరయ్య, బత్తుల నారాయణతో పాటు ఈశ్వరమ్మ, సరస్వతి, జయలక్ష్మి, గోవిందమ్మ, లక్ష్మి, సునీత, చిట్టెమ్మ, శివమ్మ, చంద్రమ్మ, పద్మమ్మ తదితరులు పాల్గొన్నారు.



# ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

## ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

గద్వాల జూలై 13(ప్రజా జ్యోతి ప్రతినిధి):ఉపముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఈనెల 14న జోగులాంబ గద్వాల జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు.సోమవారం మల్దకల్ మండలం కుర్తి రావులచెరువు గ్రామంలో నూతనంగా నిర్మించిన విద్యుత్ ఉపకేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు.ఉపముఖ్యమంత్రి విద్యుత్ ఉపకేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం సమీపంలో నిర్వహించే బహిరంగ సభలో పాల్గొంటారని తెలిపారు.సభా ప్రాంగణాన్ని పరిశీలించి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అనంతరం గ్రామంలో చేపడుతున్న ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమంపై బూత్ లెవల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. గ్రామంలోని యువత,బీఎల్ఏలు, వాలంటీర్ల సహకారంతో ఎన్యూమరేషన్ ఫారాలను పూర్తిస్థాయిలో నింపాలని సూచించారు.ఓటర్ల వివరాల



డిజిటలైజేషన్ ప్రక్రియను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.ఈ పర్యటనలో అదనపు కలెక్టర్లు మధుమోహన్,నర్సింగరావు,ఆర్డీవో శ్రీనివాసరావు,తహసీల్దార్ ఝాన్సీ రాణి,ఎంపీడీవో ఆంజనేయరెడ్డి,గ్రామ సర్పంచ్ భగవంతు,విద్యుత్ శాఖ అధికారులు,ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను గడువులోగా పూర్తిచేయాలి

**చిన్నంబావి,జులై 12 (ప్రజా జ్యోతి)**

ఎస్ఐఆర్ ఫారాలు పూర్తి చేసి గడువులోగా అందిం చాలని చిన్నంబావి మండల తహసిల్దార్ శ్రీనివాస్ అన్నారు. చిన్నంబావి మండల కేంద్రంలోని కొప్పునూరు గ్రామ పంచాయతీ ఏర్పాటు చేసిన ప్రత్యేక ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) శిబిరాన్ని తహసీల్దార్ శ్రీనివాస్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా శిబిరంలో జరుగుతున్న ఫారాల స్వీకరణ, పరిశీలన, నమోదు ప్రక్రి యను తహసీల్దార్ క్షుణ్ణంగా పరిశీలించి అధికారు లకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భం గా తహసీల్దార్ మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం అత్యంత కీలకమైనదని అర్హులైన ప్రతి ఒక్కరి వివరాలు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదు అయ్యేలా అధికారులు బాధ్యతాయు తంగా పనిచేయాలని సూచించారు. ఎస్ఐఆర్ ఫారాలను పూర్తిస్థాయిలో నింపించి, నిర్ణీత గడువులోగా అందించాలని బీఎల్ వోలు సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. ఫారాలపరిశీలనలో ఎలాంటి నిర్లక్ష్యం ప్రదర్శిం చకుండా ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించాలని, తప్పులు, లోపాలు లేకుండా నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన



మార్గదర్శకాలు అందిస్తూ,సందేహాలను నివృత్తి చేయాలని అధికారులకు తెలిపారు. ఓటరు జాబితా పారదర్శకంగా, ఖచ్చితంగా రూపొందేలా ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వడ్డేమాన్ బిచ్చన్న,బీచుపల్లి యాదవ్,బూత్ లెవెల్ అధికారులను, సూపర్వైజర్ శివ ప్రసాద్ మరియు జీపీఓ రాములమ్మ, పంచాయతీ, రెవెన్యూ సిబ్బంది, బీఎల్ వోలు, పాల్గొన్నారు.

## పేట గడ్డపై జనసేన జెండా ఎగరడం కాయం

### -రాష్ట్ర నాయకులు ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్


-జనసేన పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం

నారాయణపేట జిల్లా ప్రతినిధి, జులై 13 (ప్రజా జ్యోతి): జనసేన పార్టీ ఆశయ సిద్ధాంతాలు నచ్చి అధినేత పవన్ కళ్యాణ్ ధర్మ పోరాటానికి ముగ్ధులై పార్టీ నీ బలోపేతం చేసేందుకు నేడు గ్రామ గ్రామాన జనసేన పార్టీలోకి భారీగా చేరికలు కొనసాగుతున్నది చూస్తుంటే రాబోయే రోజుల్లో నారాయణపేట గడ్డపై జనసేన పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమని రాష్ట్ర నాయకులు ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ అన్నారు. నారాయణపేట జిల్లా కేంద్రంలో మక్తల్ నియోజకవర్గ ఇన్చార్జ్ మరియు రాష్ట్ర యువజన విభాగం అడ్హక్ కమిటీ సభ్యులు డాక్టర్ మణికంఠ గౌడ్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర నాయకులు,ఉమ్మడి మహబూబ్ నగర్ పార్లమెంటరీ ఇన్చార్జ ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ హాజరయ్యారు. అనంతరం జనసేన పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై తెలంగాణతో పాటు సరిహద్దు ప్రాంతమైన కర్ణాటక రాష్ట్రం నుండి పార్టీలోకి చేరేందుకు వచ్చిన వందమంది యువకులకు రాష్ట్ర నాయకులు ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ అభిమానులకు జనసేన పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మక్తల్ నియోజకవర్గ ఇన్చార్జ్ మరియు రాష్ట్ర యువజన విభాగం అడ్హక్ కమిటీ సభ్యులు డాక్టర్ మణికంఠ గౌడ్ మాట్లాడుతూ జనసేన పార్టీ బలోపేతానికి జిల్లా నాయకులు, ప్రతి ఒక్క కార్యకర్త కూడా కంకణ బద్ధులై కృషి చేస్తున్నారని, మన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయ సిద్ధాంతాలను గురించి గ్రామ గ్రామాన ప్రజలకు యువకులకు వివరిస్తూ పార్టీ కోసం కష్టపడుతున్న ప్రతి ఒక్క కార్యకర్తను జనసేన పార్టీ గుర్తిస్తుందని, నేటి తరం యువకులకు రాజకీయ భవిష్యత్తును కల్పించడమే మన నాయకుడు పవన్ కళ్యాణ్ లక్ష్యమన్నారు. అనంతరం రాష్ట్ర నాయకులు ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ నారాయణపేట జిల్లాలో జనసేన పార్టీ బలోపేతం అవుతున్న విధానాన్ని చూస్తుంటే రాబోయే రోజుల్లో నారాయణపేట గడ్డపై జనసేన పార్టీ జెండా ఎగరవేసేందుకు జనసేన పార్టీ కార్యకర్తలు కంకణ బద్ధులై సిద్ధమవుతున్నట్లు కనిపిస్తుందన్నారు. నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గంలో డాక్టర్ మణికంఠ గౌడ్ పార్టీలో చేరికతో ఒక మొక్కగా ప్రారంభమైన జనసేన పార్టీ ఇప్పుడు ఒక మహా వృక్షంగా మారి నారాయణపేట జిల్లాలో జనసేన పార్టీ భారీగా బలోపేతం అవుతుందన్నారు. అంతేకాకుండా పొరుగు రాష్ట్రమైన కర్ణాటక నుంచి కూడా పెద్ద ఎత్తున యువకులు తరలివచ్చి పార్టీలో చేరడం అంటే అది మన జనసేన పార్టీ సిద్ధాంతాలే కారణమన్నారు.

ఏది ఏమైనా పవన్ కళ్యాణ్ ఆశయాలను క్షేత్రస్థాయికి తీసుకెళ్లి, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేయాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. నారాయణపేట జిల్లా కేంద్రంలో జనసేన పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చిరాగ్ ప్రజీత్ ప్రజీత్ గౌడ్ వంగ లక్ష్మణ్ గౌడ్, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నాయకులు సాంబశివుడు ముకుంద నాయుడు మేడలా రామకృష్ణ రవీందర్ గౌడ్ మహబూబ్ వీరామహిళలు శ్రీవల్లి రాగజ్యోతి సాయి శరత్ గౌడ్ బాలకృష్ణ ముకురాల కృష్ణ కురుమన్న నారాయణపేట జిల్లా నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి గుడిసె నరసింహ కృష్ణ వెంకట్ అరుణ్ కుమార్ డీకే అశోక్ బాదేపల్లి నరేష్ గౌడ్ హనుమంతు బాలు రెడ్డి భీమేష్ ప్రవీణ్ ఉమేష్ షోఫీ శ్యామ్ కర్ణాటక నాయకులు వన్నప్ప బీరదర్ విశాల్ తదితరులు నారాయణపేట జిల్లా జనసేన పార్టీ నాయకులతో పాటు కర్ణాటకలోని గురుమిట్కల్, రాయచూర్ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో అభిమానులు,కార్యకర్తలు పాల్గొన్నారు.




## భక్తులతో కిక్కిరిసిన అడ్డాకుల రామలింగేశ్వర, శివాంజనేయ స్వామి ఆలయాలు



**అడ్డాకుల, జూలై 13 (ప్రజా జ్యోతి):**

అడ్డాకుల మండల కేంద్రంలోని శ్రీ శ్రీ శివాంజనేయ స్వామి దేవస్థానం, సమీపంలోని కందూర్ శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయాలు సోమవారం భక్తులతో కిక్కిరిశాయి. 14 సంవత్సరాలకు ఒకసారి వచ్చే అత్యంత పవిత్రమైన మాస శివరాత్రి ఆరుద్ర నక్షత్రం సందర్భంగా ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు.ఈ విశిష్టమైన మాస శివరాత్రి సందర్భంగా వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయాలకు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక అభిషేకాలు, పంచామృతాభిషేకాలు నిర్వహించి తమ మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ ప్రాంగణం భక్తుల రద్దీతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. అలాగే పలువురు భక్తులు అన్నదాన కార్యక్రమాలను నిర్వహించి వచ్చిన భక్తులకు ప్రసాదాలు, భోజనాలను అందజేశారు.అడ్డాకుల శ్రీ శివాంజనేయ స్వామి దేవాలయ ప్రధాన అర్చకులు రాజేశ్వర్ స్వామి ఆధ్వర్యంలో వేద మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు, అభిషేకాలు, ఆరాధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు శివనామస్మరణతో ఆలయాలను మార్మోగించారు.

## బండ్ల జ్యోతి జన్మదిన వేడుకలు

### -విద్యార్థులకు బ్యాగుల పంపిణీ ఎమ్మెల్యే సతీమణి




**గద్వాల (ప్రజా జ్యోతి) జూలై 13:**

గద్వాల నియోజకవర్గంలోని గద్వాల మండలం పూడూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సతీమణి బండ్ల జ్యోతి జన్మదిన సందర్భంగా బండ్ల జ్యోతి గ్రామ సర్పంచ్ బుజ్జన్న బికేయంఆర్ యువసేన సభ్యుడు పూడూర్ పాండు ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్యాగుల పంపిణీ చేశారు అనంతరం కేక్ కటింగ్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలి

నారాయణపేట ప్రతినిధి జూలై 13 (ప్రజా జ్యోతి)

ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 32 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను డి.ఆర్.ఓ రాజేశ్వరి కి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ త్వరగా పరిష్కరించాలని డి . ఆర్.ఓ.అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఫణి రాజ్, డిప్యూటీ కలెక్టర్,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# మరికల్లో ఎస్సార్ ఓటర్‌లిస్ట్‌ను సకాలంలో పూర్తి చేయాలి

### – అధికారులు-నేతృత్వంలో ర్యాలీ ;

నారాయణపేట ప్రతినిధి జులై, 13, (ప్రజా జ్యోతి)

నారాయణపేట జిల్లా,మరికల్ మండలంలో ఎస్సార్ ఓటర్‌లిస్ట్‌లను సక్రమంగా పూర్తి చేయాలని, మరికల్ మండల కేంద్రంలో సోమవారం మండల వివిధ శాఖల అధికారులు మరియు అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు చురుగ్గా పాల్గొని ఎస్ఐఆర్ ఫాం లు పూర్తిచేసి తమకు కేటాయించిన బిఎల్ఓ లకు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మరికల్ మండల ఎంపిడిఓ పృథ్వీరాజ్, మండల తహసిల్దార్ రామకోటి, జిల్లా కాంగ్రెస్ నాయకులు సూర్య మోహన్ రెడ్డి,మరికల్ గ్రామ సర్పంచ్ చెన్నయ్య, ఉప సర్పంచ్ కాజా, జిపిఓ వెంకటప్ప, మండల అధ్యక్షులు హర్షవర్ధన్ రెడ్డి, రాఘవేందర్, హరీష్, టైసన్ రఘు, శ్రీకాంత్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, అలాగే అఖిలపక్ష నేతలు బొదిగెల శ్రీనివాసులు, రాజేష్, రమేష్, గోవర్ధన్, మంగలి వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.అదేవిదంగ పంచాయతీ కార్యదర్శి మల్లేష్, వార్డు సభ్యులు శివకుమార్, సురిటి చంద్రశేఖర్, రఘు,మతీన్ ఇతర స్థానిక నేతలు కూడా కార్యక్రమంలో పాల్గొన్నరు.ర్యాలీలో అధికారుల స్పందన ప్రకారం, ఎస్సార్





ప్రక్రియలో భాగంగా ప్రజలందరినీ ఓటర్ జాబితాలలో సరిచేస్తామని వెల్లడించారు. గ్రామాల్లో కూడా పంపిణీ చేసిన ఎస్సార్ కాగితాలను వెంటనే తమకు కేటాయించిన వీఎల్ఓ లకు అందించాలని సూచించారు, ప్రజలతో నేరుగా సంప్రదించి తక్షణ అవసరమైన సవరింపులు చేయాల్సిందిగా ఆదేశిస్తున్నాం అని గుర్తుచేశారు.

# కాంగ్రెస్‌లోకి డాక్టర్ మధుసూదన్ రెడ్డి?

### శివకుమార్ రెడ్డి రాజకీయ చాణక్యం.. భవిష్యత్ రాజకీయాలకు వ్యూహాత్మక అడుగులు?

**నారాయణపేట ప్రతినిధి జూలై 13 (ప్రజా జ్యోతి)**

నారాయణపేట నియోజకవర్గ రాజకీయాల్లో శివకుమార్ రెడ్డి వ్యూహాత్మకంగా ముందుకు సాగుతున్నారనే చర్చ రాజకీయ వర్గాల్లో జరుగుతోంది. గతంలో టీఆర్ఎస్‌లో ఉన్న సమయంలో జిల్లా పరిషత్ చైర్మన్‌గా బండారి భాస్కర్ ఎంపికలో కీలక పాత్ర పోషించి పార్టీ బలోపేతానికి కృషి చేశారనే అభిప్రాయం ఉంది. అలాగే గత అసెంబ్లీ ఎన్నికల్లో తక్కువ సమయంలోనే తన కోడలిని ఎమ్మెల్యేగా గెలిపించుకోవడంలో కూడా ఆయన రాజకీయ వ్యూహం ప్రధానంగా నిలిచిందని అనుచరులు చెబుతున్నారు.ప్రస్తుతం కూడా స్థానికంగా కొన్ని రాజకీయ పరిణామాలు కొనసాగుతున్నప్పటికీ, వాటికి దూరంగా ఉంటూ సంస్థాగత బలోపేతంపై శివకుమార్ రెడ్డి దృష్టి సారించినట్లు సమాచారం. రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ప్రజల్లో మంచి గుర్తింపు, ప్రభావం ఉన్న నాయకులను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించే ప్రయత్నాలు చేస్తున్నారనే ప్రచారం సాగుతోంది.ఈ క్రమంలో నారాయణపేట మండలం జాజాపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ చిన్నపిల్లల వైద్యుడు డాక్టర్ మధుసూదన్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుని, ఆయనకు పీఏసీఎస్ (సింగిల్ విండో) చైర్మన్ పదవి ఇవ్వాలని శివకుమార్ రెడ్డి ఆలోచనగా ఉన్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. డాక్టర్ మధుసూదన్ రెడ్డిని పార్టీలో చేర్చుకోవడం ద్వారా మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయవచ్చని ఆయన భావిస్తున్నట్లు సమాచారం.



రాజకీయ వర్గాల్లో వినిపిస్తున్న సమాచారం ప్రకారం, గతంలో బీఆర్ఎస్ నాయకుడు రాజేందర్ రెడ్డికి రాజకీయంగా సహకరిం చినప్పటికీ, గ్రామంలో గ్రూపు రాజకీయాలను ప్రోత్సహించడం, రాజకీయ అవగాహన లేకుండా నిర్ణయాలు తీసుకోవడం వంటి అంశాలపై డాక్టర్ మధుసూదన్ రెడ్డి అసంతృప్తితో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇదే కారణంగా ఆయన రాజకీయంగా కొత్త నిర్ణయం తీసుకునే అవకాశాలపై చర్చ జరుగుతోంది. డాక్టర్ మధుసూదన్ రెడ్డికి ప్రజల్లో మంచి పేరు ఉంది. గతంలో ఆయన తన సతీమణిని జడ్పీటీసీ ఎన్నికల్లో పోటీ చేయించగా, ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో ఆయన మద్దతు తెలిపిన అభ్యర్థి విజయం సాధించారు. వైద్యుడిగా సేవలందిస్తూ ప్రజల్లో విశ్వాసాన్ని సంపాదించుకున్న ఆయన కాంగ్రెస్‌లో చేరితే నారాయణపేట మండల రాజకీయ సమీకరణాలపై ప్రభావం ఉండే అవకాశం ఉందని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. అయితే, డాక్టర్ మధుసూదన్ రెడ్డి కాంగ్రెస్‌లో చేరిక లేదా పీఏసీఎస్ చైర్మన్ పదవి అంశంపై, అలాగే ఆయన అసంతృప్తికి సంబంధించిన ప్రచారంపై అధికారికంగా ఎలాంటి ప్రకటన వెలువడలేదు.

# మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రాణాలతో చెలగాటమే

### మద్యం సేవించి వాహనాలు నడిపిన వారికి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్

**మహబూబ్‌నగర్, జూలై 13 (ప్రజా జ్యోతి బ్యూరో):**

మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ జానకి ఆదేశాల మేరకు, మహబూబ్‌నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో సోమవారం డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడిన వాహనదారులకు వారి కుటుంబ సభ్యుల సమక్షంలో అవగాహన, కౌన్సెలింగ్ కార్యక్రమం నిర్వహించారు. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కె. రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి డ్రంక్ అండ్ డ్రైవ్ ఉల్లంఘనలకు పాల్పడిన 25 మంది వాహనదారులు తమ కుటుంబ సభ్యులతో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ కె. రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కేవలం వాహనదారుల ప్రాణాలకే కాకుండా రహదారులపై ప్రయాణించే అమాయకుల ప్రాణాలకు కూడా ముప్పు వాటిల్లుతుందని హెచ్చరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ చట్టరీత్యా శిక్షార్హమైన నేరమని, ఇటువంటి నిర్లక్ష్యం కుటుంబాలకు తీవ్ర విషాదాన్ని మిగులుస్తుందని అన్నారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, మద్యం సేవించిన తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలు నడపరాదని సూచించారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, బాధ్యతాయుతంగా వ్యవహరించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని పేర్కొన్నారు. కౌన్సెలింగ్ అనంతరం ఉల్లంఘనదారులు భవిష్యత్తులో ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ, మద్యం సేవించి వాహనాలు నడపబోమని హామీ ఇచ్చారు.రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి పౌరుడు ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ పోలీసు శాఖకు సహకరించాలని ట్రాఫిక్ పోలీసులు విజ్ఞప్తి చేశారు.



## ఎరువులను ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు విక్రయిస్తున్న డీలర్లపై చర్యలు తీసుకోవాలి

### మల్దకల్ వ్యవసాయ అధికారికి సీపీఐ నేతల వినతి




**మల్దకల్ జూలై 13(ప్రజా జ్యోతి):**

ఎరువులను గరిష్ఠ చిల్లర ధర (ఎంఆర్పీ) కంటే అధిక ధరలకు విక్రయిస్తున్న డీలర్లపై వెంటనే చర్యలు తీసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) నాయకులు మండల వ్యవసాయ అధికారి రాజశేఖర్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు.రైతుల నుంచి అందిన ఫిర్యాదుల మేరకు 20:20:0:13 ఎరువు బస్తాపై ముద్రించిన ఎంఆర్పీ రూ.1,425 ఉండగా,కొందరు ఫర్టిలైజర్ డీలర్లు రూ.1,800 నుంచి రూ.2,100 వరకు విక్రయిస్తున్నారని సీపీఐ నాయకులు ఆరోపించారు.ఈ అంశంపై సంబంధిత డీలర్లపై తనిఖీలు నిర్వహించి,చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి రాజశేఖర్ మాట్లాడుతూ,ఎంఆర్పీ కంటే అధిక ధరకు ఎరువులు విక్రయించినట్లు ఆధారాలు,రసీదులు లేదా ఖాళీ ఎరువు బస్తాలతో రైతులు ఫిర్యాదు చేస్తే,సంబంధిత డీలర్లపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కామ్రేడ్ రంగన్న,మండల నాయకుడు వెంకటేష్,రైతులు గోపాల్,బీసన్న,పాపన్న తదితరులు పాల్గొన్నారు.

## భూ సర్వేను వేగవంతం చేయాలి




**నారాయణపేట ప్రతినిధి జూలై 13 (ప్రజా జ్యోతి)**

నారాయణ పేట మక్తల్ కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భాగంగా చేపట్టిన భూ సర్వేను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆదేశించారు. సోమవారం సాయంత్రం జిల్లాలోని సర్వేయర్లతో సమావేశం నిర్వహించారు. నారాయణ పేట మక్తల్ కొడంగల్ ఎత్తిపోతల పథకంలో ఇంకా సేకరించాల్సిన భూ సేకరణ పై సర్వేయర్ లు నిర్లక్ష్యం చేయకుండా వేగంగా చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, ఆర్డీవో రమేష్, సర్వే ల్యాండ్ ఏ డీ వేణు గోపాల్ పాల్గొన్నారు

## విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి

### –జిల్లా మైనారిటీ అధికారి రషీద్

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జులై 13 (ప్రజా జ్యోతి): విద్యార్థినులకు నాణ్యమైన ఆహారం అందివ్వాలని జిల్లా మైనారిటీ అధికారి రషీద్ అన్నారు. సోమవారం తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ బాలికల, పాఠశాల కళాశాలను,ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాజరు రిజిస్టర్ ఉపాధ్యాయుల విద్యార్థినుల హాజరు గురించి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యత బియ్యం నాణ్యత తదితర వాటిపై చర్చించారు. ప్రతిరోజు భోజనం నాణ్యతను పరిశీలించి విద్యార్థినులకు అందజేయాలని, పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని మైనారిటీ అధికారి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎలిజబెత్ సిబ్బంది పాల్గొన్నారు.



# అద్దె వాహనాల బిల్లులు పెంచాలి

**పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి**

**– లేనిపక్షంలో జూలై 15 నుంచి ప్రభుత్వ శాఖలకు అద్దె వాహనాల సేవలు నిలిపివేత: జిల్లా కలెక్టర్‌కు అద్దె వాహన యజమానుల సంఘం వినతి**



మహబూబ్‌నగర్, జూలై 13 (ప్రజా జ్యోతి బ్యూరో): ప్రభుత్వ శాఖలకు అద్దె ప్రాతిపదికన వాహనాలు సమకూరుస్తున్న వాహన యజమానుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ మహబూబ్‌నగర్ జిల్లా అద్దె వాహన యజమానుల సంఘం సోమవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించింది. హైర్ ఛార్జీలను పెంచడంతో పాటు గత రెండు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ, 2017 నుంచి ఇప్పటివరకు అద్దె వాహనాల హైర్ ఛార్జీల్లో ఎలాంటి పెంపు జరగలేదని తెలిపారు. గత తొమ్మిదేళ్లలో డీజిల్ ధరలు, విడిభాగాల ధరలు, వాహనాల మరమ్మతుల ఖర్చులు, ఇన్సూరెన్స్ ప్రీమియం, టైర్ల ధరలు, ఇంజిన్ ఆయిల్, డ్రైవర్ల వేతనాలు, నిర్వహణ వ్యయాలు గణనీయంగా పెరిగినప్పటికీ, ప్రభుత్వ శాఖలకు అందిస్తున్న అద్దె వాహనాల చార్జీలు మాత్రం 2017 నాటి రేట్లకే కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో వాహనాల నిర్వహణ భారంగా మారిందని, అద్దె వాహనాల ద్వారా జీవనం సాగిస్తున్న యజమానులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గత రెండేళ్లుగా వివిధ ప్రభుత్వ శాఖల్లో బిల్లులు పెండింగ్‌లో ఉండటంతో పరిస్థితి మరింత క్లిష్టంగా మారిందన్నారు. బ్యాంకు రుణాల ఈఎంఐలు, ఇన్సూరెన్స్, పన్నులు, వాహనాల నిర్వహణ ఖర్చులు, డ్రైవర్ల జీతాలు చెల్లించలేక అనేక మంది అప్పుల పాలవుతున్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సంఘం నిర్వహించిన సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానం చేసి, ప్రభుత్వం తమ సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే ఈ నెల 15వ తేదీ నుంచి జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖలకు అందిస్తున్న అద్దె వాహనాల సేవలను నిరవధికంగా నిలిపివేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఈ నిర్ణయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లేందుకు అధికారికంగా వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ తక్షణమే జోక్యం చేసుకుని ప్రస్తుత మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా అద్దె వాహనాల హైర్ ఛార్జీల పెంపునకు రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని, అలాగే వివిధ శాఖల్లో గత రెండు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న బిల్లులను అత్యవసరంగా విడుదల చేసి వాహన యజమానులకు చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని సంఘం నాయకులు విజ్ఞప్తి చేశారు. సమస్యలను సానుకూలంగా పరిష్కరిస్తే ప్రభుత్వ సేవలకు యథావిధిగా సహకరిస్తామని, లేనిపక్షంలో ఈ నెల 15 నుంచి అద్దె వాహనాల సేవలను నిలిపివేయడం తప్ప తమకు మరో మార్గం ఉండదని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అద్దె వాహన యజమానుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు అబ్దుల్ రహమాన్, రఘుగౌడ్, రాకేష్, అబ్దుల్ ఖాదర్, ఆంజనేయులు, తిరుపతి తదితర సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## పూరిగుడిసెలను పరిశీలించిన తహసీల్దార్



**చిన్నంబావి, జూలై 13 (ప్రజా జ్యోతి)**

చిన్నంబావి మండలం కొప్పునూరు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకానికి దరఖాస్తు చేసుకున్నా వారి నివాసాలను తహసీల్దార్ శ్రీనివాస్, సర్పంచ్ వడ్డెమాన్ బిచ్చన్న తో కలిసి పరిశీలించారు. అర్హుల వివరాలను నమోదు చేసి, నివేదికను జిల్లా కలెక్టర్‌కు పంపనున్నట్లు తహసీల్దార్ తెలిపారు. ప్రభుత్వం నిబంధనల ప్రకారం నిజమైన అర్హులను గుర్తిస్తున్నామని తహసీల్దార్ తెలిపారు.

## పెద్ద దగడ వాసి అదృశ్యం



చిన్నంబావి, జూలై 13 (ప్రజాజ్యోతి)

చిన్నంబావి మండలం పెద్ద దగడ గ్రామానికి చెందిన పోతుగంటి కురుమయ్య (70) ఈ నెల 8న ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. బంధువులు, సమీప గ్రామాల్లో వెతికినా ఆచూకీ లభించలేదు. ఆయన గురించి సమాచారం తెలిసిన వారు 7670839557 లేదా 9177339490 నంబర్లకు తెలియజేయాలని కుటుంబ సభ్యులు కోరారు.

# భూసేకరణలో లోపాలు సరిచేయాలి..

**రెవెన్యూ రికార్డు తప్పిదాలతో రైతు భరోసా నిలిచిపోయిందని గడి మునకన్పల్లి రైతుల ఆవేదన**



**నారాయణపేట, ప్రతినిధి జూలై 13 (ప్రజా జ్యోతి)**

నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం గడి మునకన్ పల్లి గ్రామానికి చెందిన రైతులు తమ భూ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో వినతిపత్రం సమర్పించారు. నారాయణపేట--కొడంగల్ ఎత్తిపోతల పథకం భూసేకరణ ప్రక్రియలో ఏర్పడిన లోపాల కారణంగా తాము ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు తెలిపారు. భూముల వివరాల నమోదు, సర్వే నంబర్లు, విస్తీర్ణం తదితర అంశాల్లో తేడాలు రావడంతో తమకు అందాల్సిన రైతు భరోసా నిలిచిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. దామరగిద్ద తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన రికార్డు నమోదు లోపాల కారణంగానే తమ భూములు సమస్యాత్మకంగా మారాయని రైతులు ఆరోపించారు. తాము సాగు చేస్తున్న భూములకు సంబంధించిన వివరాలు సక్రమంగా నమోదు కాకపోవడంతో ప్రభుత్వ వ్యవసాయ పథకాల ప్రయోజనాలు పొందలేకపోతున్నామని తెలిపారు. భూసేకరణ సమయంలో క్షేత్రస్థాయి పరిస్థితులను పూర్తిగా పరిశీలించకుండా వివరాలు నమోదు చేయడం వల్ల సమస్యలు తలెత్తాయని రైతులు పేర్కొన్నారు. తరతరాలుగా సాగు చేసుకుంటున్న భూముల రికార్డులను అధికారులు పరిశీలించి వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా సరిచేయాలని కోరారు. భూముల వాస్తవ పరిస్థితులు, సాగు హక్కులు, రెవెన్యూ రికార్డుల్లో నమోదైన వివరాలపై క్షేత్రస్థాయి విచారణ చేపట్టి సమస్యను పరిష్కరించాలని రైతులు విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ రికార్డుల్లో ఉన్న తప్పులను సరిచేసి, నిలిచిపోయిన రైతు భరోసా సహా ఇతర ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అర్హులైన రైతులకు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు.

## నులిపురుగుల నివారణతో పిల్లల ఆరోగ్యానికి భరోసా

మహబూబ్‌నగర్, జూలై 13 (సాక్ష్యం బ్యూరో): జిల్లా కేంద్రంలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ కళాశాలలో సోమవారం నిర్వహించిన జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా విద్యార్థినులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో నులిపురుగుల నివారణకు అత్యంత ప్రాధాన్యత ఉందన్నారు. నులిపురుగుల వల్ల రక్తహీనత, పోషకాహార లోపం, ఆకలి తగ్గడం, కడుపునొప్పి, బరువు పెరగకపోవడం వంటి సమస్యలు తలెత్తుతాయని తెలిపారు. డీవార్మింగ్ కార్యక్రమం ద్వారా పిల్లల్లో రోగనిరోధక శక్తి పెరగడంతో పాటు శారీరక, మానసిక వికాసం మెరుగుపడుతుందని పేర్కొన్నారు. ఒక సంవత్సరం నుంచి 19 సంవత్సరాల లోపు వయస్సు గల ప్రతి చిన్నారికి ఆల్బెండజోల్ మాత్రలు తప్పనిసరిగా అందించాలని, ప్రభుత్వం నిర్వహిస్తున్న జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డా. ఎ. శ్రీనివాసులు మాట్లాడుతూ, ఒకటి నుంచి రెండు సంవత్సరాల లోపు పిల్లలకు అర మాత్రను పొడి చేసి నీటిలో కలిపి ఇవ్వాలని, రెండు సంవత్సరాలు పైబడిన వారికి 400 మిల్లీగ్రాముల పూర్తి మాత్రను నమిలి మింగేలా ఇవ్వాలని సూచించారు. ఖాళీ కడుపుతో మాత్రలు వేయకుండా, ఆహారం తీసుకున్న తర్వాత మాత్రమే ఇవ్వాలని తెలిపారు. పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఆయా విద్యాసంస్థల్లోనే, పాఠశాలలకు వెళ్లని చిన్నారులకు అంగన్‌వాడీ కేంద్రాలు, ఆశా కార్యకర్తల ద్వారా ఉచితంగా ఆల్బెండజోల్ మాత్రలు అందజేస్తామని ఆయన తెలిపారు. పిల్లల గోర్లు ఎప్పటికప్పుడు కత్తిరించడం, పరిశుభ్రమైన తాగునీటిని వినియోగించడం, పండ్లు, కూరగాయలను శుభ్రంగా కడిగి తినడం, బహిరంగ మలవిసర్జనకు బదులుగా మరుగుదొడ్లను ఉపయోగించడం వంటి పరిశుభ్రత అలవాట్లు నులిపురుగుల నివారణకు దోహదపడతాయని వైద్యాధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా. ఎన్. శైలజ, డా. బి. శంకర్, డా. రాజు, డా. పులి విద్య, డా. నరేష్ చంద్ర, డా. ప్రవీణ్, మెడికల్ కళాశాలకు చెందిన డా. బిందు, మహాలక్ష్మి, హన్మంతు, నాగరాజు శెట్టి, భాస్కరాచారి, సుభాష్, సీతారామ్, ఆరోగ్య శాఖ సిబ్బంది, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.



## గుండుమాల్ శివారులో భూమివివాదం

**నారాయణపేట్ ప్రతినిధి జూలై 13, (ప్రజా జ్యోతి)**

నారాయణపేట్ జిల్లా గుండుమాల్ శివారులో 712 సర్వే నంబర్ కు చెందిన ఇల్లు నిర్మాణ స్థలాన్ని గలిగి ఉన్న కుటుంబ సభ్యుడు కుటుంబ విభజనపై వివాదం కారణంగా ఆ ప్రాంతంలోని ఒక మహిళ స్థానిక అధికారులకు మరియు జిల్లా కలెక్టర్‌కి ఫిర్యాదు చేశారు.పిర్యాదిదారులు (పేరు), స్థానిక నివాసి, తెలిపిన వివరాల ప్రకారం, వారి కుటుంబ పెద్దలు పూర్వంలో ఆ భూమిని సమానంగా భాగాలుగా పంచకుండానే ఇళ్ల కోసం అతని కుటుంబానికి కేటాయించారు. అయితే ఇటీవల పూర్వీకుల కొడుక్కు ఆ భాగాలను తమదిగా ఆక్రమించి, పిర్యాదిదారుడిపై అఘాయిత్యాలు, ద్వారా పీడింపులు చేస్తున్నారు అని ఆమె ఆరోపించారు.

అయన వ్యాఖ్యానానికి అనుగుణంగా, పిర్యాదిదారుడు తన సమస్య గురించి గ్రామ పంచాయతీ కార్యదర్శి మరియు ఎం పి డి ఓ కి సమాచారమిచ్చినప్పటికీ ఎటువంటి త ద్దాంత పరిష్కారం అందని స్థితిలో కొనసాగుతోందని తెలిపారు. అంతేకాకుండా, తమ నాగాం (నాభర్త) మరణం తర్వాత ఈ గొడవలు మరింత తీవ్రమైంది అని పేర్కొన్నారు.



పిర్యాదిదారుడు విజ్ఞప్తి చేయడం ఏమిటంటే, జిల్లా కలెక్టర్ కి ఈ విషయాన్ని పరిశీలించి, సంబంధిత సర్వే నంబర్ ఆధారంగా భూమి కాగదాలు, పాత పంచాయతీ రికార్డులను పరిశీలించి తక్షణ పరిష్కారం అందించాలని కోరుతున్నారు. అలాగే, పరిస్థితి ఉద్రిక్తతకు మారితే పోలీసులకు సంబంధించి అవసరమైన రక్షణను కల్పించాలని కూడా అభ్యర్థించారు.

స్థానిక ప్రజల ప్రకారం, ఈ కుటుంబ విభజనకు సంబంధించిన పత్రాలతో పాటు పక్షపురులు, సాక్ష్యాలు ఉంటే విచారణ వేగంగా ముగుస్తుందని స్థానిక అధికారులు, ఉపాధికారులతో సంప్రదింపులు ప్రారంభిస్తే విషయ పరిష్కారం త్వరలోనే సాధ్యమవుతుందని ఆశిస్తున్నారు.

జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి అధికారిక ప్రకటన రాలేదని సమాచారం. సంబంధిత అధికారులు విచారణ ప్రారంభిస్తే మరింత సమాచారం అందజేస్తామన్నారు.